

ప్రజారక్షణ

ప్రాంతీయం

బుధవారం 4-11-2026 పేజీలు : 4

నిత్యావసర వస్తువుల

ధరలను తక్షణమే తగ్గించాలి

2 లో..

రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి

ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్..

ప్రజా రక్షణ/కరీంనగర్ ప్రతినిధి

నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతూ సామాన్య ప్రజల జీవితాలను భారంగా మారుస్తున్నాయని, ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నాయని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి విమర్శించారు.మంగళవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్లు లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు అనేక హామీలు ఇచ్చినప్పటికీ, వాటిలో చాలా హామీలు ఇంకా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని అన్నారు. ముఖ్యంగా మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తామన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను నిరీక్షణలో ఉంచడం సరికాదని విమర్శించారు.రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య ప్రజలకు అందనంతగా పెరిగిపోతున్నాయని, కూరగాయలు, పప్పులు, వంటనూనె, వంటగ్యాస్ ధరల భారంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు.



కరీంనగర్ ప్రధాన మార్కెట్ స్థలాన్ని కాపాడాలి..

2 లో..

బీజేపీ పాలకవర్గం,మేయర్, ఎంపీ స్పందించాలి

అధికారుల నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరపాలి..

మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్

ప్రజా రక్షణ/కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ ప్రధాన మార్కెట్ ప్రాంతంలోని మున్సిపల్ ఆస్తులను కాపాడాలని, అక్కడ జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్న అక్రమ ఆక్రమణలు, నిర్మాణాలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ మాజీ మేయర్, ప్రస్తుత కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్ డిమాండ్ చేశారు. ఈ మార్కెట్ ప్రాంతంలో మొత్తం 2 ఎకరాల 18 గుంటల భూమి మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందినదని, గతంలో ప్రభుత్వం నుంచి చట్టబద్ధంగా కొనుగోలు చేసిన ఈ భూమిలో మాంసం మార్కెట్, నీటి రిజర్వాయర్, కూరగాయల మార్కెట్ కొనసాగుతున్నాయని తెలిపారు.మస్జిద్-ఎ-అదాలత్ భూమికి సంబంధించి గతంలో మున్సిపల్ కార్పొరేషన్‌కు, మసీదు కమిటీకి మధ్య న్యాయవివాదం జరిగిందని గుర్తుచేశారు. ఈ వివాదంలో మున్సిపల్ కార్పొరేషన్ దాఖలు చేసిన జస్రా నెం.5072/2006పై 2011 జూన్ 8న హైకోర్టు మున్సిపాలిటీకి అనుకూలంగా తీర్పునిచ్చిందని, అనంతరం సుప్రీంకోర్టులో దాఖలైన ప్రత్యేక అనుమతి పిటిషన్‌ను 2011 సెప్టెంబర్ 30న కొట్టివేసిందని వివరించారు.అయితే 2011 సెప్టెంబర్ 13న గెజిట్ సవరణ ద్వారా మసీదు భూమి విస్తీర్ణం, సరిహద్దుల్లో మార్పులు జరిగాయని, దీనిపై మున్సిపల్ కార్పొరేషన్ 2016లో తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ నెం.39802/2016 దాఖలు చేసిందని తెలిపారు.



పంట కోతలను వాయిదా వేసుకోవాలి

తుఫాను ప్రభావం దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలి

హైదరాబాద్, నవంబరు 2:

మురసు తుఫాను ప్రభావం నేపథ్యంలో నష్టం వాటిల్లకుండా ఉండేందుకు పంటల కోతలను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు విజ్ఞప్తి చేశారు. అలాగే రైతులు పంటల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, ఇందుకు వారిని అప్రమత్తం చేయాలని వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం సచివాలయం నుంచి తుమ్మల 'రైతు నేస్తం' వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావంతో యాసంగి సీజన్‌లో వర్షపాతం, నీటి లభ్యతలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధిక నీటి అవసరం ఉన్న పంటల విషయంలో పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని, తక్కువ నీటితో సాగు చేసుకునే చిరుధాన్యాలు, పశుగ్రాస పంటలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. కాగా, నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం వడ్డేపల్లికి చెందిన రిటైర్డ్ మేజర్, ప్రకృతి వ్యవసాయ రైతు సీహెచ్ నవీన్ కుమార్ తన సమీకృత వ్యవసాయ విజయ గాథను రైతులతో పంచుకున్నారు.

నిత్యావసర వస్తువుల ధరలను తక్షణమే తగ్గించాలి

రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి

ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ డిమాండ్..





ప్రజా రక్షణ/కరీంనగర్ ప్రతినిధి

నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతూ సామాన్య ప్రజల జీవితాలను భారంగా మారుస్తున్నాయని, ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నాయని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మీ విమర్శించారు.మంగళవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్లు లక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలను విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు అనేక హామీలు ఇచ్చినప్పటికీ, వాటిలో చాలా హామీలు ఇంకా పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని అన్నారు. ముఖ్యంగా మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తామన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను నిరీక్షణలో ఉంచడం సరికాదని విమర్శించారు.రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు సామాన్య ప్రజలకు అందనంతగా పెరిగిపోతున్నాయని, కూరగాయలు, పప్పులు, వంటనూనె, వంటగ్యాస్ ధరల భారంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. రోజువారీ కూలీ చేసుకునే కుటుంబాలు కనీస అవసరాలను తీర్చుకోవడానికి కూడా ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం మాత్రమే ప్రజల ఆహార అవసరాలను తీర్చడానికి సరిపోదని అన్నారు. బియ్యంతో పాటు కందిపప్పు, పెసరపప్పు, శనగపప్పు, వంటనూనె, చక్కెర, గోధుమలు తదితర 14 రకాల నిత్యావసర సరుకులను ప్రతి నెలా ఉచితంగా లేదా సబ్సిడీ ధరలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. సరుకుల పంపిణీపై ప్రకటనలకే పరిమితం కాకుండా ఆచరణలో అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తామని చెప్పడం కాకుండా మహిళల ఆర్థిక స్వావలంబన, ఉపాధి, భద్రత, సమానత్వానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, పేదలకు ఇళ్లు, నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.దేశంలో పెరుగుతున్న మతతత్వ రాజకీయాలు, ఫాసిస్టు ధోరణులు ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ విలువలకు సవాలుగా మారుతున్నాయని అన్నారు. ప్రజల అసలు సమస్యలైన ధరల పెరుగుదల, నిరుద్యోగం, పేదరికం, మహిళలపై హింస వంటి అంశాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. ప్రజాస్వామ్య హక్కులను, లౌకిక విలువలను, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకోవడానికి మహిళలు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పడుతున్న ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని, రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకుల పంపిణీని వెంటనే ప్రారంభించాలని మల్లు లక్ష్మీ డిమాండ్ చేశారు.ప్రజల ఆహార భద్రత, మహిళల హక్కులు, సామాజిక న్యాయం కోసం ఐద్వా నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని, మహిళలందరూ సంఘటితమై తమ హక్కుల సాధన కోసం ఉద్యమించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి కోనేటి నాగమణి జిల్లా ఉపాధ్యక్షురాలు డి అన్నపూర్ణ టౌన్ కార్యదర్శి సిహెచ్ రోజా జిల్లా నాయకురాలు డివిజన్ అధ్యక్షురాలు రజిని డివిజన్ కార్యదర్శి నాగమణి నాయకురాలు శారద మానస కనుకవ్వ తదితరులు పాల్గొన్నారు

కరీంనగర్ ప్రధాన మార్కెట్ స్థలాన్ని కాపాడాలి..

బీజేపీ పాలకవర్గం,మేయర్, ఎంపీ స్పందించాలి

అధికారుల నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరపాలి..

మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్



ప్రజా రక్షణ/కరీంనగర్ ప్రతినిధి

కరీంనగర్ ప్రధాన మార్కెట్ ప్రాంతంలోని మున్సిపల్ ఆస్తులను కాపాడాలని, అక్కడ జరుగుతున్నాయని ఆరోపణలు వస్తున్న అక్రమ ఆక్రమణలు, నిర్మాణాలపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ మాజీ మేయర్, ప్రస్తుత కార్పొరేటర్ సర్దార్ రవీందర్ సింగ్ డిమాండ్ చేశారు. ఈ మార్కెట్ ప్రాంతంలో మొత్తం 2 ఎకరాల 18 గుంటల భూమి మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందినదని, గతంలో ప్రభుత్వం నుంచి చట్టబద్ధంగా కొనుగోలు చేసిన ఈ భూమిలో మాంసం మార్కెట్, నీటి రిజర్వాయర్, కూరగాయల మార్కెట్ కొనసాగుతున్నాయని తెలిపారు.మస్జిద్-ఎ-అదాలత్ భూమికి సంబంధించి గతంలో మున్సిపల్ కార్పొరేషన్‌కు, మసీదు కమిటీకి మధ్య న్యాయవివాదం జరిగిందని గుర్తుచేశారు. ఈ వివాదంలో మున్సిపల్ కార్పొరేషన్ దాఖలు చేసిన జడ్సా నెం.5072/2006పై 2011 జూన్ 8న హైకోర్టు మున్సిపాలిటీకి అనుకూలంగా తీర్పునిచ్చిందని, అనంతరం సుప్రీంకోర్టులో దాఖలైన ప్రత్యేక అనుమతి పిటిషన్‌ను 2011 సెప్టెంబర్ 30న కొట్టివేసిందని వివరించారు.అయితే 2011 సెప్టెంబర్ 13న గెజిట్ సవరణ ద్వారా మసీదు భూమి విస్తీర్ణం, సరిహద్దుల్లో మార్పులు జరిగాయని, దీనిపై మున్సిపల్ కార్పొరేషన్ 2016లో తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ నెం.39802/2016 దాఖలు చేసిందని తెలిపారు. ఈ కేసు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో మార్కెట్ స్థలానికి సంబంధించిన భూములపై అధికారులు పూర్తి రికార్డులను పరిశీలించి చట్టపరమైన స్పష్టత తీసుకోవాలని కోరారు.ఇటీవల మార్కెట్ ప్రాంతంలో కొన్ని నిర్మాణాలు చేపట్టినట్లు తమ దృష్టికి వచ్చిందని, దీనిపై ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు స్పందించడం లేదని సర్దార్ రవీందర్ సింగ్ ఆరోపించారు. మున్సిపల్ ఆస్తులను రక్షించాల్సిన అధికారులే నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నించారు. మార్కెట్ భూమిని అధికారికంగా సర్వే చేసి, అక్రమ ఆక్రమణలు ఉన్నట్లు తేలితే చట్టప్రకారం తొలగించాలని, అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ వ్యవహారంపై బీజేపీ పాలకవర్గం, మేయర్, ఎంపీ వెంటనే స్పందించాలని అన్నారు. తమకు ఈ వివాదంతో సంబంధం లేకపోతే ప్రజా ఆస్తుల పరిరక్షణ కోసం తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇది రాజకీయాలకు సంబంధించిన అంశం కాదని, కరీంనగర్ ప్రజలకు చెందిన ఆస్తులను కాపాడాలనే ఉద్దేశంతోనే తాను ఈ సమస్యను లేవనెత్తుతున్నానని స్పష్టం చేశారు.తాను బీఆర్ఎస్ నాయకుడిగా కాకుండా డివిజన్ కార్పొరేటర్‌గా ప్రజల ఆస్తుల పరిరక్షణ కోసం పోరాడుతున్నానని, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాలు, వ్యాపార సంఘాలు ఈ అంశంపై కలిసి రావాలని పిలుపునిచ్చారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే ప్రజలతో కలిసి దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సర్దార్ రవీందర్ సింగ్ హెచ్చరించారు.

జర్నలిస్ట్ శ్రీనివాస్ జాదవ్‌కు టీయూడబ్ల్యూజే ఘన నివాళి



ప్రజా రక్షణ/కరీంనగర్ ప్రతినిధి

జనగొంతుక ఎడిటర్, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ జాదవ్ మృతి పట్ల టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కరీంనగర్ జిల్లా శాఖ ఘనంగా నివాళు లర్పించింది. ఈ సందర్భంగా యూనియన్ జాతీయ కార్యదర్శి నగునూరి శేఖర్ మాట్లాడుతూ.. జాదవ్ అకాల మరణం జర్నలిస్టు సమాజానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గాండ్ల శ్రీనివాస్, కొయ్యడ చంద్రశేఖర్ తక్షణ ఆర్థిక సాయంగా రూ.10 వేల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎలగందుల రవీందర్, రాష్ట్ర అనుబంధ కమిటీ సభ్యుడు నర్సింగోజు మహేంద్రాచారి ,తోట రమణ,బండి రఘు తదితరులు పాల్గొని నివాళు లర్పించారు.

జర్నలిస్టు జాదవ్ మృతి సమాజానికి తీరని లోటు...

- మొగురం రమేష్

ప్రజా రక్షణ/కరీంనగర్ ప్రతినిధి

సామాజిక ఉద్యమకారుడు, జన గొంతుక ఎడిటర్ శ్రీనివాసరావు జాదవ్ మృతి జర్నలిస్టులతో పాటు, సమాజానికి తీరని లోటు అని ఆల్ మీడియా యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ మొగురం రమేష్ అన్నారు. ఆయన మృతి పట్ల సంతాప వ్యక్తం చేస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. జాదవ్ నిరంతరం సమాజంలో నెలకొన్న సమస్యల గురించి చర్చించే వారన్నారు. ఎప్పుడు ప్రశ్నించే వ్యక్తిగా అందరికీ కనిపించేవాడు. ఆయన మరణం ఉద్యమకారులను, జర్నలిస్టు లోకాన్ని కలిసి వేసింది.

మాల మహానాడు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పులి సుధీర్ నియామకం

ప్రజా రక్షణ/కరీంనగర్ ప్రతినిధి



మాల మహానాడు (చెన్నయ్య సంఘం) కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పులి సుధీర్‌ను నియమించినట్లు సంఘం నాయకులు ప్రకటించారు.ఈ సందర్భంగా పులి సుధీర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన సంఘం రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మాల మహానాడు బలోపేతానికి, మాల సామాజిక వర్గ అభ్యున్నతికి, హక్కుల సాధనకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.సంఘం ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ జిల్లాలోని మాల సోదరులందరినీ ఐక్యం చేసి, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.పులి సుధీర్ నియామకం పట్ల పలువురు నాయకులు, సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.